# The sacrifices of police martyrs are unforgettable | CP







**|Amberpet| "Bureaucrats News"** | Rachakonda Police Commissioner Sudheer Babu paid tributes to the valiant police personnel on the occasion of the Police Commemoration Day. Today, on Police Commemoration Day, we honour the bravery and sacrifice of our police personnel. Their unwavering dedication ensures the safety of our people. They exemplify courage and determi nation. Their proactive efforts and assistance during humanitarian challenges are equally commendable.". Commissioner Sudheer Babu said Police Commemoration Day in India aims to pay homage to the policemen who were killed in an ambush by Chinese troops at Hot Springs in Ladakh in 1959. It is observed every year on October 21, and serves as a reminder of the valour and commitment shown by police personnel. On the occasion of Police Commemoration Day, Rachakonda CP Sudheer Babu IPS laid floral tributes at the Police Martyrs Memorial Stupa and portraits of Police Martyrs at the CAR Headquarters, Amberpet on Monday. Speaking on this occasion, he reminded that thousands of policemen across the country lost their lives in the line of duty and the police commemoration day is being celebrated across the country to commemorate the ten CRPF jawans who laid down their lives in a surprise attack by Chinese forces at Hot Springs in Ladakh on 21st October, 1959.

Rachakonda CP Sudheer Babu reminded that for the welfare of Rachakonda police, special medical camps, health check-up camps for police personnel and their families, etc. He said that from October 21 to 27, 2024, blood donation camps, essay competitions, online open house, photography and short film competitions will be organized throughout Rachakonda Commissionerate to celebrate Police Flag Day. CP suggested that students and other citizens should actively participate in this program. The program was attended by 10 family members of the martyrs from Yadadri zone of Nalgonda district and three family members from Ibrahimpatnam division. CP expressed deep condolences to the families of the martyrs. Later, he met them and inquired about their well-being. The CP asked the people to recognize the supreme sacrifices of the police and to cooperate with the citizens to keep the society crime-free.

The commissioner suggested that the police personnel in Rachakonda should work with dedication for the maintenance of peace and security in the spirit of police martyrs.On this occasion, Yadadri DCP Rajesh Chandra IPS, Malkajgiri DCP Padmaja IPS, LB Nagar DCP Praveen Kumar IPS, DCP Admin Indira, SB DCP Karunakar, DCP Crime Arvind Babu, SHE Team DCP Usha Vishwanath, Traffic DCP 1 Manohar, Traffic DCP 2 Srinivasulu, SOT DCP Muralidhar, Additional DCPs, Presidents of Police Officers Association CH Bhadra Reddy, Krishna Reddy and others participated.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

* రాచకొండ సి పి సుధీర్ బాబు





ప్రజాస్పూర్తి, హైదరాబాద్: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాచకొండ సి పి సుధీర్ బాబు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా రాచకొండ సిపి సుధీర్ బాబు అంబర్‌పేట సిఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి, పోలీసు అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, 21 అక్టోబర్, 1959 లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినాన్ని పోలీసు పతాక దినంగా పాటిస్తున్నామని సీపీ గుర్తు చేశారు. దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. రాచకొండ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలు తదితర అనేక భద్రతా చర్యలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. 2024 అక్టోబరు 21 నుంచి 27 వరకు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు పతాక దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, వ్యాసరచన పోటీలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఇతర పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి జోన్ లోని 10 మంది అమరుల కుటుంబ సభ్యులు, ఇబ్రహీంపట్నం డివిజన్ లోని ముగ్గురు కుటుంబ సభ్యులు హాజరై అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల కుటుంబాలకు సీపీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారితో మమేకమై, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల అత్యున్నత త్యాగాలను ప్రజలు గుర్తించాలని, సమాజాన్ని నేరరహితంగా ఉంచేందుకు పౌరులు సహకరించాలని సీపీ కోరారు. పోలీసు అమరవీరుల స్పూర్తితో రాచకొండ పరిధిలోని పోలీసు సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, మల్కాజ్గిరి డిసిపి పద్మజా, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, డిసిపి అడ్మిన్ ఇందిరా, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, షీటీం డిసిపి ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఎస్ఓటి డిసిపి మురళీధర్, అడిషనల్ డీసీపీలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.భద్రా రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22 Oct 2024
https://www.prajaspoorthi.com/clip/16780

ప్రజాపక్షమే మా లక్ష్యం
ప్రజాస్పూర్తి
PRAJASPOORTHI తెలుగు దినపత్రిక

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

- అమరులైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం
- జిల్లా కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి :** పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పెరేడ్ గ్రౌండ్లో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి, ముఖ్యఅతిథిగా పాల్గొని పోలీస్ గౌరవవందనం స్వీకరించి మాట్లాడారు. జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన సీఐ యాదగిరి, ఎస్ఐలు జాన్ విల్సన్, రాజగోపాలచారి, హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, కానిస్టేబుళ్లురాంమూర్తి, ప్రకాష్ సింగ్ లకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, రామ్ చందర్రావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, ఆర్ఎస్ఐలు సాయిప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసు సేవలు గొప్పవి: తేజస్ నందలాల్ పవార్**

**సూర్యాపేట, ముద్ర ప్రతినిధి :** పోలీసుల త్యాగాలు, సేవలు గొప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మా నాయక్ , అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డిలతో కలిసి కలెక్టర్పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించి మాట్లాడారు. పోలీస్ పరేడ్ కమాండర్ గా ఆర్ఐ నరసింహ వ్యవహరించారు. కాగా పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, కోశాధికారి పాల సైదులు, పట్టణ కార్యదర్శులు పట్టేటి కిరణ్, ఐతగాని మల్లయ్య గౌడ్, నాయకులు ఆకుల మారయ్య గౌడ్, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొవ్వొత్తుల ర్యాలీ**

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో పూల సెంటర్ నుండి కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అమరవీరుడు కల్నల్




సంతోష్ బాబు విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన అమరవీరుల త్యాగాలను అదనపు ఎస్పీ నాగేశ్వరరావు కొనియాడారు.

**పోలీసుల త్యాగం ఎంతో గొప్పది: రాహుల్ రాజ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:** పోలీసు అమరవీరుల త్యాగం ఎంతో గొప్పదని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ డీపీఓ ఆవరణలో స్తూపం వద్ద ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ నివాళులు అర్పించారు. అదనపు ఎస్.పి. మహేందర్, డిటీఓ వెంకటస్వామి, డి.ఎస్.పిలు ప్రసన్న కుమార్, వెంకట్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రంగ నాయక్, ఆర్.ఐ శైలెందర్, జిల్లాలోని సి.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, అధికారులు, సిబ్బంది పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. డీపీఓ ఆవరణలో రెడ్డి క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎఎస్పీ మహేందర్, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మహిపాల్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస్ శర్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దేమె యాదగిరి, కోశాధికారి వంగరి కైలాసం, సభ్యులు జి.పి స్వామి తదితరులు పాల్గొన్నారు.

**పోలీసుల త్యాగం మరువలేనిది: సుధీర్ బాబు**

**ముద్ర, మల్కాజిగిరి :** దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని రాచకొండ సీపీ సుధీర్ బాబు గుర్తు చేశారు. వారి త్యాగాలను మనం మరువలేమన్నారు. అంబర్‌పేట సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి , పోలీసు అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు రాజేష్ చంద్ర, పద్మజా, ప్రవీణ్ కుమార్ ,ఇందిరా, కరుణాకర్, అరవింద్ బాబు, ఉషా విశ్వనాథ్, మనోహర్, శ్రీనివాసులు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరం**

**అచ్చంపేట, ముద్ర ప్రతినిధి :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పోలీస్టేషన్లో పోలీసుల అమరుల వీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లైన్స్ క్లబ్ అచ్చంపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్‌క్లబ్ చైర్మన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**సీఐఎస్ఎఫ్ ఎన్ ఎఫ్ సీ యూనిట్ లో...**

**ముద్ర , కుషాయిగూడ:** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని... సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) యూనిట్ ఎంఎఫ్ సీలో ఘనంగా నివాళులర్పించారు. సోమవారం డీఏఈ కాలనీలోని సీఐఎస్ఎఫ్ మైదానంలో... యూనిట్ కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్ పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు.

ముద్ర
Tue, 22 October 2024
epaper.mudranews.in/c/76090578